www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 10 డిసెంబర్ 2023 | 5 | కాకినాడ

వల్లభ స్వామికి రూ.5.11 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం వివిధ టిక్కెట్ల ద్వారా రూ.3,79,540, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,29,340, కేశఖండన ద్వారా రూ.12,000 ఆదాయం సమకూరిందని ఆలయ జిఒ పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహార ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, గ్రామస్తులు ఆలయంలో యాత్రికులకు అవసరమైన సేవలందించారన్నారు.

జగనన్న ఆరోగ్య సుర(శి)క్ష

- ఆశాలపై అదనపు భారం
- రిఫర్ చేసినా వీరిదే బాధ్యత
- రవాణా, భోజన ఖర్చులు నిల్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని పాలకులు గొప్పలు చెబుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశలపై ఆర్థిక భారం వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెరుగైన వైద్య సేవలు కోసం జిల్లా కేంద్రంలో ఉన్న పెద్దాస్పత్రికి రోగులను రిఫర్ చేస్తుండగా వారిని తీసుకెళ్లే బాధ్యతను ఆశ వర్కర్లకు అప్పగించారు. రోగులకయ్యే రవాణా, భోజన ఖర్చులను మాత్రం ఇవ్వడం మరచిపోయారు. దీంతో అరకొర వేతనాలతో నెట్టుకొస్తున్న ఆశాలకు అదనపు భారం తప్పడం లేదు.

కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 3,200 మంది ఆశా కార్యకర్తలు రోగులకు సేవలందిస్తున్నారు. మాతా శిశు మరణాలను తగ్గించేందుకు కృషి, ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి పనులతోపాటు, పుట్టిన చిన్న పిల్లలకు ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్లు వేయించడం, 12 వారాల లోపు ఉన్న గర్భిణులను గుర్తించడం వంటివి వీరి ప్రధాన విధులు. డెంగ్యూ, టిబి, లెప్రసీ వంటి వ్యాధులకు సంబంధించిన సర్వేలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరుతో ఆశా వర్కర్లకు మరింత పని భారాన్ని పెంచారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద వైద్యసేవలు అందించేందుకు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, ఇతర వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి తొలుత సర్వేలు చేశారు. బిపి, షుగర్, రక్త శాతం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించారు. థైరాయిడ్, హెచ్ఐవి, కిడ్నీ, లివర్ తదితర వ్యాధి ఉన్నవాళ్లను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేయడంతోపాటు దగ్గర్లో జరిగిన మెడికల్ క్యాంపునకు తీసుకుని వెళ్లారు. 45 రోజులపాటు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రోగులను జిల్లా కేంద్రంలో ఉన్న జిజిహెచ్‌కు తీసుకెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఆర్థిక భారంతో అవస్థలు

జిల్లాలో ఉన్న పలు పిహెచ్‌సిల పరిధిలో జగనన్న సురక్ష క్యాంపు ద్వారా పదుల సంఖ్యలో రోగులను జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వారి బాధ్యతను ఆశాలకు అప్పగించారు. వారిని దగ్గర ఉండి తీసుకెళ్లడం నుంచి ఆసుపత్రిలో ఒపి చీటీ తీసి సంబంధిత వైద్యునికి చూపించే వరకు ఆశాలను బాధ్యులను చేశారు. పైగా రోగుల రవాణా, భోజన ఖర్చులు మీరే భరించాలని వైద్యులు ఆశాలకు సూచించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ ఆర్థిక భారాన్ని వారే మోశారు. కాకినాడ రూరల్ పండూరు పిహెచ్ సీ పరిధిలో బేబీ అనే ఆశ వర్కర్ ఇద్దర్ని రూ.300 రవాణా ఛార్జీల కోసం వెచ్చించి జిజిహెచ్‌కు తీసుకుని వెళ్లారు. ఇదే మండలంలో వాకలపూడి ఆశాలు చంటమ్మ, మెర్సీ, రమణయ్యపేట ఆశా సూర్యాకాంతం, సర్పవరం ఆశ శారద వారి వారి పరిధిలో రోగులను సొంత ఖర్చులతో తీసుకుని వెళ్లినా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇలా జిల్లాలో అనేకమంది ఆశలపై అదనపు భారం పడింది. దీనిపై ఆయా పిహెచ్ సీల వైద్యులను సంప్రదించగా ప్రభుత్వం నుంచి రవాణా ఛార్జీలు త్వరలో వస్తాయని చెబుతున్నట్లు ఆశాలు 'ప్రజాశక్తి'కి తెలిపారు.

పెద్దాస్పత్రిలో చికిత్స అనంతరం రోగితో ఆశ వర్కర్

మాపై అదనపు అర్థిక భారం

ఆశా వర్కర్లకు ప్రభుత్వం అరకొర వేతనాలే ఇస్తున్నది. అన్ని ఆరోగ్య సేవల్లో వినియోగించుకుంటున్నా కనీస వేతనాలు ఇవ్వడం లేదు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులను జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లినా రవాణా ఛార్జీలు కూడా ఇవ్వకపోవడం శోచనీయం. 2019 నుంచి టిబి రోగులను తీసుకెళ్లిన బిల్లులు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇలా ఆర్థిక భారం వేయడం సమంజసంగా లేదు.

- చంద్రమళ్ల పద్మ,
ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి.

'ఆడుదాం ఆంధ్రా' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ప్రారంభించనున్న ఆడుదాం ఆంధ్రా పోస్టర్‌ను శనివారం పర్యాటక మంత్రి ఆర్‌కె.రోజా ఆవిష్కరించారు. సామర్లకోట భీమేశ్వర ఆలయం వద్ద రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో యువత విద్యార్థులు ఆసక్తి గలవారు ఉత్సాహంగా పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, కౌన్సిలర్లు సేపేని సురేష్, పాగా సురేష్ పాల్గొన్నారు.

మళ్లీ సిఎం జగనే : మంత్రి రోజా

రాష్ట్రాభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమ పాలనకు మళ్లీ మళ్లీ ఎపి ముఖ్యమంత్రిగా సిఎం జగనే అవ్వాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. పంచారామాల పర్యటనలో భాగంగా శనివారం సామర్లకోట భీమేశ్వరాలయంలో మంత్రి రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి రోజాకు ఆలయ ఇఒ టి.సూర్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వెలుపల మంత్రి రోజా మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో పంచారామాలను దర్శించుకోవడం తనకు ఆనవాయితీ అని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల వద్ద సౌకర్యాలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ఆలయం అభివృద్ధితోపాటు ఔటర్ రింగ్ రోడ్డు ఆలయం వెనక నుంచి త్వరలో చేపట్టే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, వైసిపి నాయకులు సేపేని సురేష్, పాగా సురేష్, దూది రాజు పాల్గొన్నారు.

మంత్రి రోజాకు స్వాగతం పలుకుతున్న దొరబాబు

11 నుంచి పంట నష్టంపై సర్వే

ప్రజాశక్తి - పెద్దాపురం

తుపాను, వర్షాల కారణంగా పెద్దాపురం మండల పరిధిలో జరిగిన పంట నష్టాలపై ఈ నెల 11 నుండి సర్వే నిర్వహిస్తామని ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు పెద్దాపురం మండల పరిధిలో పంట నష్టపోయిన కర్రపెండలం దుంప,అరటి తోటలను, పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. పంట నష్టపోయిన రైతులు తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకుని పంట నష్టం వివరాలు సిబ్బందికి అందజేయాలన్నారు. గ్రామాల వారీగా పంట నష్టం పరిశీలన బృందాలను ఏర్పాటు చేసి ఈ నెల 11వ తేదీ నుంచి పరిశీలన జరుపుతారన్నారు. 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వివరాలు నమోదు చేస్తారన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎం.జానకి, సుజాత, బిహెచ్‌ఎలు సత్తిబాబు, సత్యనారాయణ, జ్యోతి, బిహెచ్‌ఎలు విష్ణు, జెస్సికా, అమృత, విఆర్ఒ బంగారమ్మ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

జగ్గంపేట మండలం గుర్రంపాలెం సీలింగ్ భూములను సాగుదారులకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. వాస్తవ సాగుదారులకు కాకుండా రాజకీయ ప్రమేయంతో పెత్తందారులకు భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు, దేశెట్టి సురేష్, వల్లూరి రాజబాబు, చార్లెస్, ముసలి బాబు, నాగేశ్వరరావు, అన్నవరం, నాగభూషణం, శివాజీ, సత్తిబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

ట్రోఫీని ఆవిష్కరిస్తున్న లైన్స్ క్లబ్ ప్రతినిధులు

నేడు 2వ నేషనల్ కరాటే పోటీలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని డిఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రెండో నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు లయన్స్ క్లబ్ శ్రీ భీమేశ్వర జిల్లా చైర్మన్ చిత్తులూరి వీర్రాజు, విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఎపి స్టైల్ చీఫ్ డి.శంకర్ రావులు చెప్పారు. టోర్నమెంట్ కు సంభందించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం సామర్లకోట పట్టణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో సుమారుగా 10 రాష్ట్రాల నుంచి 900 మంది క్రీడాకారులు, కరాటే కోచ్‌లు పాల్గొంటున్నట్టు చెప్పారు. ఈ క్రీడలను లయన్స్ జిల్లా గవర్నర్ వెల్లూరు సూర్యనారాయణ, జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్, రెండో జిల్లా వైస్ గవర్నర్ వి.కోటేశ్వర రావు, క్లబ్ రీజియన్ చైర్మన్ చిత్తులూరి శ్రీదేవి, పాస్ట్ గవర్నర్ బాదం బాలకష్ణ, కరాటే ఇండియన్ స్టైల్ చీఫ్ ఆర్ మల్లిఖార్జున్ గౌడ్, ఎపి స్టేట్ మున్సిపల్ కౌన్సిలర్ ఛాంబర్ మాజీ చైర్మన్ డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకూ జరిగే ఈ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రముఖులు, ఉత్సాహవంతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ రీజియన్ చైర్ పర్సన్ చిత్తులూరి శ్రీదేవి, కరాటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ఎన్ మూర్తి, ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు బి.రామారావు, ఎం.లోవరాజు, బి.సత్యనారాయణ, టివి.రమణ, సీనియర్ కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు.

పంట నష్టాల పరిశీలన

తుపాను ప్రభావంతో దెబ్బ తిన్న పంటలను పలువురు శనివారం పరిశీలించారు. రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

కాకినాడ రూరల్ నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ) డిమాండ్ చేశారు. రూరల్ నియోజకవర్గం కరప మండలం యండమూరులో ఆయన నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గతంలో ప్రకతి వైపరీత్యాలు వచ్చినప్పుడు చంద్రబాబు తక్షణమే స్పందించి వారిని అన్నీ విధాలా ఆదుకునేవారని చెప్పారు. నేడు జగన్ కనీసం రైతులకు న్యాయం చేయడం లేదన్నారు. తాడేపల్లి ప్యాలస్‌లో ఉండి రైతుల గురించి ఆలోచించే తీరిక జగన్‌కు లేదన్నారు.. తడిసిన, ధాన్యాన్ని, తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టరిహారాన్ని చెల్లించాలన్నారు. **కరప** తుపాను కారణంగా కురిసిన వర్షాలకు తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలుచేసేలా చర్యలు తీసుకుంటామని కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు రైతులకు హామీ ఇచ్చారు. మండలంలోని పెద్దాపురప్పాడులో నాయకులు, అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కళ్లాల్లో, లే అవుట్లలో, రోడ్డు మార్జిన్లలో ఉన్న ధాన్యంరాశులు, ఆరపెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ధాన్యంరాశులు తడిసిపోయి దెబ్బతిన్నాయని, కోయని చేలు పడిపోయి. పనమీద ముంపునకు గురవ్వడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు తమ బాధలను వివరించారు. తేమశాతం పేరుతో తక్కువ రేటుకు అడుగుతున్నారని, నిబంధనలు సడలించి, ధాన్యం కొనుగోలు చేయించాలని రైతులు కోరారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌ఎ తుపాను నష్టాన్ని, ధాన్యం పరిస్థితిని ముఖ్యమంత్రి, సివిల్ సప్లస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, ధాన్యంకొనుగోలుకు తగినచర్యలు తీసుకుంటామన్నారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతీరైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. సమగ్రంగా పరిశీలించి, పంటనష్టం నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. 11వ తేదీనుంచి వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పొలాలను పరిశీలించి పంటనష్టం నమోదు చేస్తారని తెలిపారు. నష్టపోయిన మొత్తం విస్తీర్ణం నమోదయ్యేలా చూడాలని కరప సబ్ డివిజన్ ఎడిఎ కె.బాబూరావును ఎంఎల్‌ఎ ఆదేశించారు. ఆన వెంట ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి, ఉపసర్పంచ్ బిరుదా శ్రీనివాస అప్పారావు, మాజీ సర్పంచ్ గొల్లపల్లి ప్రసాదరావు, వైసిపి మండల కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, వేములవాడ సర్పంచ్ కమిడి మంగాదేవి, నల్లా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం అంచనాలు సేకరించాలి

తుపాను కారణంగా కరప మండలంలో పంటనష్టం జరిగిన అంచనాలను సిద్ధం చేయాలని డిప్యూటీ కలెక్టర్ శ్రీరమణి అధికారులను ఆదేశించారు. కరప మండలంలో తహశీల్దారు పొన్నమండ శ్రీనివాసరావుతో కలిసి ఆమె పలు ప్రాంతాల్లో పర్యటించారు. నీట మునిగిన వరి పొలాలను, మొలకెత్తిన ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరమణి మాట్లాడుతూ మండలంలో నష్టం జరిగిన ఏ ఒక్క రైతును విడిచిపెట్టకుండా ప్రభుత్వ సహాయం అందించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలని సూచించారు. త్వరతగతిని పంట నష్ట అంచనాల పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదికల సమర్పించేలా పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మాచరరావు, విఆర్ఒలు తదితరులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** వాకతిప్పలో తుపాను ప్రభావం వల్ల దెబ్బతిన్న పంటలను పిఠాపురం ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు శనివారం పరిశీలించారు. నీట మునిగిపోయిన వరి చేలను, మొలకలు వచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. నష్టపోయి రైతులందరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయాధికారి జోగరాజును ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు రావు. చిన్నారావు, ఆనాల సుదర్శన్, వ్యవసాయాధికారి జోగిరాజు, ఎఎఒ శివ కుమార్, రైతులు దామెర రవికుమార్, జ్యోతుల సత్యనారాయణ, రావు అశోక్, కుక్కల వెంకట రమణ, సర్పంచ్ కర్రి చిన్నారావు పాల్గొన్నారు. **కాజులూరు** తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని జనసేన రామచంద్రపురం ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంజేరు, శీల, కాజులూరులో నష్టపోయిన పంట పొలాలను టిడిపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రభుత్వం చెప్పిన మాటలు నమ్మి ఆర్‌బికెల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తారని ఎదురుచూసి తుఫాను వలలో చిక్కుకుపోయి రైతులు కన్నీరు పెడుతుంటే మంత్రి వేణు మాత్రం రైతులు కన్నీళ్లతో రాజకీయం చేస్తూ ప్రతి గింజ కొంటున్నామని చెపుతున్నారన్నారు. ఏ ఆర్‌బికెలో అయినా ధాన్యం కొంటున్నారా అని ప్రశ్నించారు. జనసేన, టిడిపి ఉమ్మడి నాయకత్వం రైతులకు న్యాయం జరిగే వరకూ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పేపకాయల నారాయణరావు, జనసేన నాయకులు కూనపరెడ్డి శివ తదితరలు పాల్గొన్నారు.

కరపలో ధాన్యం పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ కన్నబాబు

యు.కొత్తపల్లిలో పంటలను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ దొరబాబు

కార్టూ'నిజం'

అతను అంతకంటే ప్రమాదం
అవినీతి భూతాన్నే మింగేశాడు..!

అలరించిన చిన్నారుల ఆటల పోటీలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

లెమన్ అండ్ స్పూన్, గన్ని బ్యాగ్ రేస్, పరుగు పందాలు వంటి పోటీల్లో చిన్నారులు ఆటపాటలతో అలరించారు. మహిళలు మ్యూజికల్ చైర్స్ ఆడి ఆనందించారు. కార్తీక మాస వనభోజనాల్లో భాగంగా జార్జిపేట శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గోపాల్ గార్డెన్స్‌లో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మా జ్యోతీరావు పూలే, దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, శెట్టిబలిజ నాయకులు పితాని బాలకృష్ణ, గుత్తుల సాయి, టేకుమూడి అనంతలక్ష్మి లక్ష్మణరావు, రెడ్డి సతీష్, గుత్తుల సూర్యనారాయణ, పెంకే ఏడుకొండలు, పిల్లి సత్తిబాబు హాజరై మాట్లాడారు. యువకులంతా సంఘటితంగా సమాజ హితం కోరే పనులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుత్తుల ఈశ్వరరావు, సతీష్ కుమార్, కొప్పిశెట్టి భద్రం, గెద్దాడ శ్రీనివాసరావు, రాయుడు గోవిందు, చిట్టూరి మహేష్ , దంగేటి సూరిబాబు, నీలాద్రి పాల్గొన్నారు.

ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ చైర్మన్ శివన్నారాయణ

కరప మెయిన్ రోడ్డుపై ఉన్న కుక్కలు

గ్రామ సింహాలతో జనం బెంబేలు

ప్రజాశక్తి -కరప

మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సింహాలతో ప్రజలు పిల్లలు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల కూరాడ, కరప తదితర గ్రామాల్లోని చిన్న పిల్లలపైన, పాడి ఆవులు, దూడలపైన కుక్కలు దాడి చేసి గాయపరచిన సందర్భాలు ఎక్కువయ్యాయి. చీకటి పడితే గ్రామాల్లో ప్రజలపై దాడికి దిగడంతో బయటకు రావడానికి భయపడుతున్నారు. కరప మెయిన్ రోడ్డుపై వాహనాలపై వెళుతున్న వారిని వెంటాడి కాళ్లపై దాడి చేస్తున్నాయి. కరప చివరి మాసం దుకాణాల వద్ద ఎక్కువగా సంచారంతో వాహనాలపై వెళ్లే వారికి అడ్డుగా వచ్చి పడడంతో గాయాలు పాలైన సందర్భాలు చాలా చోటు చేసుకుంటున్నాయి. గ్రామపంచాయతీలో అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు శనివారం నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ సంస్థ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతినెలా రెండో శనివారం వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ సమాజ సేవను సామాజిక బాధ్యతగా చేపట్టి నిస్సహాయుల సంక్షేమం కోసం కోరమండల్ మహిళా క్లబ్ పలు సేవా కార్యక్రమాలు చేస్తుండడం అభినందనీయమని అన్నారు. పరులకు సహాయం చేయడంతో మనలో ఒక సానుకూల దక్పథం ఏర్పడి ఎంతో సంతోషంతో పాటు ఆనందం కలుగు తుందని అన్నారు. ప్రతి ఒక్కరితో సేవా గుణం అలవరచుకోవాలని చెప్పారు. శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ సజన, విజయలక్ష్మి, అడబాల రత్న ప్రసాద్, రాజా పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - బిక్కవోలు

మండలంలో తొస్సిపూడిలో సాయిరాం రైస్ మిల్లు వద్ద లారీ ఢీకొని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామచంద్రపురానికి చెందిన గుత్తుల కృష్ణ తన భార్య లక్ష్మితో కలిసి బైకుపై దోసకాయ పల్లిలో బంధువుల ఇంటికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తొస్సిపూడి సాయిరాం రైస్ మిల్లు వద్దకు వచ్చేసరికి బైకును వెనక నుంచి కర్రలు లోడుతో వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మి (65) అక్కడికక్కడే మృతి చెందింది. కృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. బిక్కవోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కృష్ణను 108లో అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బుజ్జిబాబు తెలిపారు.

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న సోమేష్

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-శంఖవరం

మనిషి శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని రాయల్ కాపునాడు అధ్యక్షుడు, వ్యాపారవేత్త అడపా సోమేష్ అన్నారు. శనివారం కత్తిపూడిలో ఐక్య క్రిస్మస్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడలను అడపా సోమేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అనంతరం వాలీబాల్ పోటీల్లో విజేతలకు అడపా సోమేష్ సహాయంతో అందించిన బహుమతులను బహుమతులు అందజేశారు.

వనసమారాధనలో పాల్గొన్న తెలగా సభ్యులు

ఘనంగా వన సమారాధన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక తెలగా అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్దాపురంలో కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, తాడి రాజగోపాలరావు, పసుపులేటి సాయిబాబా, పేర్నీడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ గణేష్‌కుమార్

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా తగిన చర్యలు తప్పవని ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం గండేపల్లి మండలం ఉప్పలపాడులో ఎస్ఐ గణేష్ కుమార్ ఉప్పలపాడులోని ప్రజలతో సమావేశమై వారితో చర్చించారు. శెట్టిబలిజపేటలోని గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. గ్రామస్తులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, యువత ఎటువంటి గొడవల జోలికి వెళ్లకూడదని, రాబోయే ఎన్నికల నేపథ్యంలో, ఉప్పలపాడులో ఏ విధమైన గొడవలు జరగకుండా ఉండేందుకు యువత, పెద్దలు ముఖ్యపాత్ర పోషించాలని, యువత చెడు వ్యసనాలు జోలికి వెళ్లకుండా, ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల గురించి, సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించారు.

సిఎంను కలిసిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు శనివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. తుపాను ప్రభావం వల్ల నియోజకవర్గంలో ఉన్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయని, రైతులను ఆదుకోవాలని కోరినట్టు ఎంఎల్ఎ తెలిపారు. 1996లో రూ.35 వేల లోన్‌తో ఇళ్లు నిర్మించారని, అవి ఇప్పుడు శిథిలాస్థితికి చేరుకున్నాయన్నారు. మళ్లీ భారీ వర్షాలు సంభవిస్తే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని అందుచేత వాటిని కూడా పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని విన్నవించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పుదుచ్చేరి కలెక్టర్‌తో సమావేశం నిర్వహించారని త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. యానాం, పరిసర ప్రాంత ప్రజలు బాగుండాలనే ఉద్దేశంతో ఆదివారం తను తలపెట్టిన హరిహర మహా యజ్ఞానికి రావాలని ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి రంగస్వామి, హోమ్ మంత్రి నమశ్శివాయం కు అందజేసినట్లు తెలిపారు.

అన్నదాతల ఆశలు ఆవిరి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

తుపాను ప్రభావంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. జిల్లావ్యాప్తంగా కళ్లాల్లో ధాన్యం తడిసిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారు. ఈ ఏడాది దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. బియ్యం ధరలు పెరగడంతో ధాన్యానికీ డిమాండ్ పెరిగింది. అయితే ఒక వైపు ప్రకృతి వైపరీత్యం, మరో వైపు ప్రభుత్వ నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంలా మారింది. గత వారంలో తుపాను కారణంగా కురిసిన వర్షాలకు ఎక్కడికక్కడే వరి పైర్లు నేలవాలడంతో పాటు, ధాన్యం రాశులు, అరటి, కూరగాయలు తదితర ఉద్యాన పంటలకు సైతం నష్టం వాటిల్లింది. ప్రభుత్వం సకాలంలో స్పదించి నిబంధనలను సడలిస్తే రైతులు తుఫానుకు ముందే ఒబ్బిడి చేసుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. తేమ శాతం పేరుతో తాత్సారం చేయడంతో రైతులు ఆరబెట్టేందుకు అవస్థలు తప్పలేదు. మరో వైపు తుపాను సాకుతో వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి సొమ్ము చేసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంటనష్టం గణన త్వరితగతిన ప్రారంభించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

అంగన్‌వాడీలు సమ్మెకు సమాయత్తం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ అంగన్‌వాడీలు చేపట్టిన ఆందోళనలు మిన్నంటాయి. గత 3 నెలలుగా దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తాజాగా సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు జిల్లాల వారీగా చేస్తున్న ఆందోళనలపై ప్రభుత్వం స్పందించలేదు. దీంతో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో వందలాది మంది అంగన్వాడీలు కదం తొక్కారు. అంగన్‌వాడీలకు మద్దతుగా పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు వెంటనడిచాయి. పాలక ప్రభుత్వాలకు హెచ్చరిక చేశాయి. ఈ వారంలో సమ్మెకు పిలుపు ఇచ్చినప్పటికీ తుపాను నేపథ్యంలో బాధితులకు పౌష్టికాహారం అందించాలనే సత్సంకల్పంతో తమ సమ్మెను 12వ తేదీకి వాయిదా వేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందంచి తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలుకోరుతున్నారు.

దిగనంటున్న కూరగాయల ధరలు

కూరగాయల ధరలు కొండదిగనంటున్నాయి. గత నెల రోజులుగా ధరలు ఆకాశాన్నంటుతున్న విషయం విదితమే. టమోటా రూ.50 చొప్పున, కిలో మిచ్చి రూ.80 చొప్పున కొనుగోలుదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చిక్కుడు కాయలు సైతం కిలో రూ.80 మార్కు దిగిరానంటున్నాయి. ఉల్లి ధరలు కేజీ రూ.60కి చేరాయి. టమోటా, ఉల్లిపాయలు ఈ రెండింటిలో ఏది ధర పెరిగినా వంట గదిలో రోజు గడవటం కష్టమే. అటువంటి ఈ ధరలు నెల రోజులుగా ఆకాశాన్నంటంటతో సామాన్యులకు కంటి మీద కునుకు కరువైంది. ఇక ఇతర కూరగాయలు సైతం కిలో రూ.50 పైమాటే. తుపాను నేపథ్యంలో తాజాగా కూరగాయల తోటలకు పంటనష్టం వాటిల్లింది. దీంతో మరి కొన్ని రోజులపాటు ఈ ధరలు నేలను తాకే అవకాశం లేదని వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి ధరలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వణికిస్తున్న చలి

జిల్లాను చలి వణికిస్తోంది. ఒక వైపు శీతాకాలం మరోవైపు తుపాను కారణంగా రాత్రివేళ ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. దీనికితోడు పొగమంచు కూడా ఉండటంతో తెల్లవారుజామునే ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే సంకోచిస్తున్నారు. మరోవైపు సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. దీంతో ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ఇటీవల జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. సౌకర్యాలు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం కావాల్సి ఉంది.

ఘనంగా ఆకృతి షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-పిఠాపురం

ఆధ్యాత్మిక కేంద్రమైన పిఠాపురం పట్టణంలో మహిళల కలల రూపం ఆకృతి దుస్తుల షాపును శనివారం ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ్ ప్రారంభించారు. వస్త్ర ప్రపంచంలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆకృతి సంస్థల సారథ్యంలో పిఠాపురం పట్టణంలో మహిళలు మెచ్చే విధంగా షోరూములు ఉత్సాహంగా ప్రారంభించారు. ఎంఎల్ఎ పెండెం దొరబాబు క్యాష్ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో నాణ్యత కలిగిన ప్రమాణాలతో మగువలు మెచ్చే విధంగా ఆకృతి షోరూం ఉంటుందని తెలిపారు. శక్తిపీఠంగా ఉన్న పిఠాపురం పట్టణం ఇక పట్టు పీఠంగా మారనుందని ఆమె అన్నారు. షోరూమ్ అధినేత నక్కా సూర్యచంద్రరావు బ్రదర్స్, కొండేటి బుల్లేశ్వరరావు సన్స్ వినియోగదారులకు ప్రారంభోత్సవ ఆఫర్లు ఇచ్చారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న అనసూయ

ఆటలతో విద్యార్థులకు మానసికోల్లాసం

గండేపల్లి : చదువులతో పాటు విద్యార్థులకు ఆటనపాటలు అవసరమని, దీంతో వారు మానిసికోల్లాసం, శారీరక ధారుఢ్యం పెంచుకుంటారని విజేత పాఠశాల యాజమాన్య ప్రతినిధి సీతామహలక్ష్మి చెప్పారు. మండల కేంద్రమైన గండేపల్లిలో విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు అనేక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెఆప్పరు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ఏలేశ్వరం : ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ గొడత చంద్రమ్మ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఆమె కుటుంబ సభ్యులు 400 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అల్లుడు రాచర్ల రమేష్ మాట్లాడుతూ చంద్రమ్మ ఆశయాలకనుగుణంగా ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. అనంతరం సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిఎం చర్చి ఫాదర్ సత్తిబాబు, బోరా నాగమణి, రాచర్ల సరస్వతి దేవి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయంతో అవస్థలు

ఆత్రేయపురం : మెర్లపాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఊబలంక సాయిబాబా గుడి వరకు రోడ్డు లో లారీలను నిలుపుదల చేశారు. దీంతో ట్రాఫిక్ శనివారం రాత్రి వాడపల్లి వెంకన్న ఆలయానికి వెళ్లేవారు దర్శనం చేసుకుని వచ్చే యాత్రికులకు మరియు రావులపాలెం నుంచి బొబ్బర్లంక మీదుగా రాజమహేంద్రవరం కొవ్వూరు నిడద వోలు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. ఊబలంక రాంపులో ఇసుక కోసం లారీలు కిలోమీటర్ మేర నిలుపుదల చేయడంతో ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు సుమారు రెండు గంటల పైనే ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో చిన్నారులు, వృద్ధులు అవస్థలు పడ్డారు.

ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఈదరపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి ఘనంగా జరుపుకున్నారు. పండ్లు పంపిణీచేశారు.కార్యక్రమంలో నాయకులు ఎసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి జనరల్ సెక్రెటరీ మహబూబ్ ఆరిఫ్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాస్, అమలాపురం కన్వీనర్ వాకపల్లి రాంబాబు, మండల అధ్యక్షులు సాధనాల చిన్న సత్యనారాయణ, నిమ్మకాయల ప్రసాద్, ఆకుల వెంకటరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును ముమ్మిడివరం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణ లో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర రావు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గెడ్డం సురేష్ బాబు, పి.ఉదయ భాస్కర వర్మ, వడ్డీ నాగేశ్వరరావు, కంచుస్తంభం సోని, గోడి భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 206 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కోర్టులలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 206 కేసులు పరిష్కారం అయ్యాయి. వీటిలో సివిల్ కేసులు 40, క్రిమినల్ కేసులు 136, ప్రి లిటిగేషన్ కేసులు 30 ఉన్నాయి. ఈ లోక్ అదాలత్‌ల నిర్వహణకు మూడు బెంచ్‌లు ఏర్పాటు చేశారు. మొదటి బెంచ్‌కు 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి అధ్యక్షురాలిగా, న్యాయవాది ఎ.ప్రభూజీ సభ్యునిగా, 2వ బెంచ్‌కు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కె.దీప దైవ కృప అధ్యక్షురాలిగా, న్యాయవాది ఎస్.దుర్గారావు సభ్యునిగా, 3వ బెంచ్‌కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.బుల్లెమ్మ అధ్యక్షురాలిగా, న్యాయవాది ఎం.రాంబాబు సభ్యునిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేదుల సుబ్రహ్మణ్యం(మణి), కందుల నరేష్ కుమార్, తటవర్తి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొన్న కక్షిదారులకు సామర్లకోటకు చెందిన సర్వేజనా సుఖినోభవంతు స్వచ్ఛంద సేవా సంస్థ ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.

లోక్ అదాలత్‌లో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి చంద్రమౌళీశ్వరి

నైతిక బలంతోనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఏ సమాజమైనా అభివృద్ధి చెందాలంటే అవినీతి లేని నైతిక బలం అవసరమని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అవినీతి వల్ల ప్రజలకు మౌలిక వసతులు, ప్రాథమిక అవసరాలు తీరడం లేదన్నారు. ప్రజలు కూడా తమ పనుల కోసం లంచాలు ఇవ్వరాదని, డబ్బులు తీసుకుని ఓటు వేయరాదని సూచించారు. ప్రభుత్వ వ్యవహారాల్లో దాపరికం లేకుండా పారదర్శకత పాటించాలని యనమల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో ఒపి భవనం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని కాట్రావులపల్లిలో ఉన్న పిహెచ్‌సిలో పేషంట్స్ ఒపి భవనాన్ని శనివారం ప్రారంభించారు. నెక్కంటి సీ ఫుడ్స్ అడ్మిన్ మేనేజర్ ఉండవల్లి గోపీచంద్ ఆర్థిక సహాయంతో ఈ భవనం నిర్మించారు. ఆ భవనాన్ని వుండవల్లి గోపీచంద్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ జె.నరసింహ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామానికి అవసరమైన ఈ భవనం నిర్మించిన నెక్కంటి సీ ఫుడ్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డిఎంహెచ్ఒ నరసింహ నాయక్ మాట్లాడుతూ డబ్బులు అందరికీ ఉంటాయని సమాజ సేవ చేయాలనే తలంపు కొందరికే ఉంటుందన్నారు. అందులో నెక్కంటి సీ ఫుడ్స్ సేవలు మరువలేనివని కాట్రావులపల్లి ప్రభుత్వాసుపత్రికి రూ.15 లక్షలతో భవనం నిర్మించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ముసిరెడ్డి నాగేశ్వరరావు హాస్పిటల్‌కు ఎక్స్‌రే యంత్రం కావాలని కోరారు. వుండవల్లి గోపీచంద్ మాట్లాడుతూ కరోనా టైంలో ఆక్సిజన్ మిషన్ అందించామని గ్రామ పెద్దలందరూ పేషెంట్స్ ఓపి భవనం కావాలని అడగడం తాను యాజమాన్యానికి తెలియజేయగా వారు వెంటనే అంగీకరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా సుగుణ రావు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే బుల్లిబ్బులు, వెన్న వీరబాబు, కాట్రావులపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేషంట్స్ ఒపి భవనం ప్రారంభిస్తున్న ప్రముఖులు

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతి కాపురస్తులైన పల్లి అప్పలనాయుడు, తండ్రి: బంగారయ్య అను నాకు గల 369/2015 నంబరు కలిగిన ఇంటి స్థలం దస్తావేజులు 20-11-2023వ తేదీన మా ఇంటి నుండి బాలాజి చౌక్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం తీసుకురాగా పడిపోయినవి. కావున ఆచూకీ తెలిసినవారు ఈక్రింద అడ్రస్‌కు తెలియజేయగలరు.

పల్లి అప్పలనాయుడు
డో.నెం. 2-208, షిరిడి నగర్
ఏలేశ్వరం గ్రామం, ఏలేశ్వరం మండలం
కాకినాడ జిల్లా, పిన్: 533429
సెల్: 94414 63379

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

షేక్ అన్వర్ భాషా, S/o. బషీర్ సాహెబ్, డో.నెం. 76-2-4, గోరక్షణపేట, రాజమండ్రి, తూ॥గో॥ జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **9135/1993 నెంబర్లు** గల ఒరిజినల్ ఇంటి దస్తావేజులు **1-12-2023వ తేదీన** నేను నా ఇంటి నుండి తాడితోట సెంటర్‌లో జిరాక్స్ తీయించుకొని వచ్చుచుండగా తాడితోట సెంటర్ మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. ఎవరికైన పై నెంబరు ఒరిజినల్ ఇంటి దస్తావేజులు దొరికినయెడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

షేక్ అన్వర్ భాషా
డో.నెం. 76-2-4, గోరక్షణపేట
రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 90304 12326

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

మా ఆస్తి తాలూకు ది. 08-11-1971 తేది గల ఒరిజినల్ రిజిస్టర్డ్ పారిఖత్తు దస్తావేజు (దస్తావేజు నెం. 1616/1971, ఎస్.ఆర్.ఓ., పెద్దాపురం) ది. 06-12-2023వ తేదీని ఆర్.బి.కొత్తూరు నుండి పెద్దాపురంలో నేను జిరాక్స్ నిమిత్తం వెళ్లుచుండగా దారిలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్ నందు తెలియపర్చవలెను.

గుణ్ణం మధు ప్రియ,
భర్త: గుణ్ణ సతీష్‌కుమార్
డోరు నెం.10-64, యార్లగడ్డ వారి వీధి
జి.మేడపాడు (సామర్లకోట మండలం)
సెల్: 9494406268

ప్రకటన



కీ॥శే॥ **యనమదల సూరన్న** (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రూరల్ మండలం, సమనస పంచాయతి, రంగాపురం గ్రామ కాపురస్తులు యనమదల సూరన్న, S/o. చంద్రయ్య గారి భార్య మాణిక్యం గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా భర్త **యనమదల సూరన్న** రంగాపురం గ్రామంలో మా ఇంటి వద్ద 11-4-1993 సం॥రంలో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **యనమదల మాణిక్యం**
డోరు నెం. 6-14, రంగాపురం గ్రామం
సమనస పంచాయతి, అమలాపురం రూరల్ మండలం
సెల్: 83339 61469

బహిరంగ ప్రకటన

నా క్లయింటు దుగ్గిరాల రాణి, W/o. శ్రీనివాసరావు, వాదాలకుంట, గోపాలపురం మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా, నా క్లయింటుకు సంబంధించిన పబ్లిక్ నోటీసు జారీ చేయబడినది.

నా క్లయింటు భర్త అయిన దుగ్గిరాల శ్రీనివాసరావు గారు తన భార్య అయిన దుగ్గిరాల రాణి గారికి ఈ క్రింది షెడ్యూల్ ప్రాపర్టీ Sattlement deed గా Doc No. 6558/2023, Date: 30-10-2023 న వ్రాసి ఇచ్చారు. ఆ డాక్యుమెంట్‌కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ తేది. 18-11-20006, Doc. No. 3326/2006, dt. 21-07-2023 న వాదాలకుంట నుండి గోపాలపురం బైక్ పైన వెళ్ళుతుండగా మార్గ మధ్యలో ఎక్కడో జారిపోయినది. ఎవరికైనా దొరికిన లేక ఎటువంటి అభ్యంతరం ఉన్ననూ ఈ ప్రకటన ఇచ్చిన 7 రోజుల లోపుగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియచేయగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, అనంతపల్లి SRO Limits, వాదాలకుంట గ్రామం, స్థలం నందు 484 Sq.yards extent D.No. 1-115, R.S. No. 277 హద్దులు.
తూర్పు: దుగ్గిరాల రాంబాబు గారి స్థలం.
పడమర: జుజ్జవరపు బ్రహ్మన్న వగైరాల స్థలం.
ఉత్తరం: రాజా వీధి.
దక్షిణం: దుగ్గిరాల రంగారావు గారి ఇల్లు, స్థలం.

పమ్మి వి.నాగ వీరభద్రుడు
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
ప॥గో॥జిల్లా, సెల్: 7702311197

PUBLIC NOTICE

The Public Notice is given in instructions of my client Smt. Duggirala Rani, W/o. Srinivasa Rao, Vadalakunta Village, Gopalapuram Mandalam, East Godavari District.

That my client have below mentioned schedule property under settlement deed Doc. No. 6558/2023 executed by Duggirala Srinivasa Rao to that document the Link Document date 18-11-2006, Doc. No. 3326/2006. We lost during my clients transit by two wheeler to Gopalapuram on 21-07-2023 therefore the public notice is issued to all that anybody has custody of the said original lost document over the schedule property they shall come forward with documentary proof within seven days of tis notice to the under signed. Else of shall be demand that there are no claims or objection over the schedule property and transaction wioll be proceed with.

SCHEDULE

East Godavari Di., Gopalapuram Mandalam, Ananthapalli SRO limits Vadalakunta extention of 484 sq.yards site Door No. 1-115, R.S. No. 277 of Vadalakunta bounded:
EAST: Site of Duggirala Rambabu.
SOUTH: Site & House of Duggirala Rangarao.
NORTH: Raja Street.
WEST: Site of Jujjavarapu Brahmanna others.

PAMMI V.NAGA VEERABHADRUDU
Advocate, Tadepalligudem
W.G.Dist., Cell: 7702311197

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : పిఠాపురం
H.M.O.P. No. 153/2023
Between :
PURITIPATI LAKSHMAREDDY ...Petitioner
and
PURITIPATI LOVA LAKSHMI ...Respondent
To,
Puritipati Lova Lakshmi,
W/o. Lakshmareddy,
Ambativari Veedhi, Jamulapalli Village,
Pithapuram Mandal, Kakinada District.

పై పిటీషనరుకు, మీకు జరిగిన వివాహమును రద్దు చేయమని Divorce కోరుచూ పై కోర్టునందు పిటీషను దాఖలు చేయగా **ది. 14-12-2023కు** మీ హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. మీరు కోర్టువారు పంపిన నోటీసు తీసుకోనందున పేపర్ ప్రకటన ద్వారా ఆర్డర్ వేసియున్నారు. కావున మీరు **ది.14-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఎదుట మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. అట్లు కాని యెడల సదరు వ్యాజ్యం మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులమేరకు //

పడాల రవి, అడ్వకేట్
డో.నెం. 1-5-10, M.R. పేట
పిఠాపురం.
పిఠాపురం
ది.08-12-2023
సెల్: 98480 11614

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 172/2023,
I.A. No. 173/2023 in
O.S. No. 355/2023

Between:
Smt. Kotturi Lakshmikantham, W/o. KLN Murthy (late), aged 67 years, Occ: House wife, Dr.No. 65-9-4F, GFB, Sneha Apartment, Near GPT, Ashoknagar, Kakinada - 533003, A.P.
...Petitioner/ Plaintiff
AND
R-1: Kalluri Yashpal Reddy, S/o. Kalluri Sesha Reddy (late), Dr.No. 47-2-9, Y-Junction, Chittoori Residency, Rajahmundry 533103.
...1st Respondent/ Defendant

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి
05-12-23
జి.ఆనంద్‌కుమార్
అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9908484801

వేలం నోటీసు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 4/2019, O.S. 176/2010
బిట్వీన్:
అన్నందేవుల వెంకటరావు ***...D.Hr/వాది***
మరియు
భూడిద లక్ష్మి ***...J.Dr./ప్రతివాది***
To:
J.Dr: భూడిద లక్ష్మి, (భర్త) రాజబాబు, డోరు నెం. 7-1-400/25/2, సర్కిల్ నెంబరు: 7, ఎస్.ఆర్.నగర్, తూర్పు శ్రీనివాస కాలనీ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

దావాలో గ్రాంటు కాబడిన డిక్రీ ప్రకారం బాకీ సొమ్ము వసూలు కొరకు E.P. షెడ్యూలు ఆస్తిని వేలం వేయమని D.Hr కోరగా మీ అభ్యంతరము తెలుపుటకు **ది. 11-12-2023వ తేదిని కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి తెలుపుకోవలెనని, ఈ వేలం నోటీసు ద్వారా తెలుపడమైనది. లేనిచో మీ పరోక్షమున E.P. తీర్మానము కావునని, ఈ ప్రకటన ద్వారా కోర్టు వారి ఆర్డరు ప్రకారము మీకు తెలియజేయడమైనది.

డి.వి.ఎస్.ఎస్.రామచంద్రరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
పెద్దాపురం, సెల్: 9985691536

మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
O.P. No. 152/2023
బిట్వీన్:
ఎద్దు అప్పలరాజు **-పిటీషనర్**
మరియు
ఎద్దు (బండి) సంధ్య **-రెస్పాండెంటు**
ఎద్దు (బండి) సంధ, భర్త: ఎద్దు అప్పలరాజు, తండ్రి: బండి కామేశ్వరరావు, గృహిణి, వయస్సు 22 సం॥లు, డోర్ నెంబర్: 4-0, జామ్ తోట, కొత్త కందరాడ గ్రామం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు గల పిటీషనులో పైన తెలుపబడిన కోర్టులో మీరు రెస్పాండెంటు అయి వున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలుపబడినది ఏమనగా పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున **ది. 18-12-2023వ తేదీన పై కేసులో మీకు వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు ప్రత్యక్షంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని వచ్చి మీకు ఏవిధమైన ఆక్షేపణలు ఉన్నా తెలుపగలరు. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రచురించడమైనది)

వాయిదా తేది: 18-12-2023

గుడిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 8121678123

బహిరంగ వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 13/2021 in
O.S. No. 67/2019
Between:
కందుల సత్యనారాయణ, S/o. బుచ్చియ్య, వయస్సు 65 సం॥లు, MIG-112, వ్యాపారం, నెం. 1-99/1, వ్యవసాయం, APHB Colony, పాలకొల్లు, పాలకొల్లు JCJ. ***...DHR /ప్రతివాది***
AND
సాగి వీర వెంకట సత్య సాయిబాబా వర్మ, S/o. నరసింహ రాజు, వయస్సు 56 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 2-107, సత్తెమ్మ తాడి వద్ద, గోగన్నమఠం, మామిడికుదురు మండలం, రాజోలు JCJ.
...J.Dr/ప్రతివాది

పై నెంబరు పిటిషన్‌లో డిక్రీ బాకీ రాబట్టుకొనే నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన J.Dr/ప్రతివాది తాలూకు E.P. షెడ్యూలు దాఖల స్థిరాస్తిని బహిరంగంగా పై కోర్టు వారి ఎదుట వేలం వేయుటకు తీసుకుని రాబడినది. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ దిగువ షెడ్యూల్ దాఖల స్థిరాస్తిని **ది. 20-12-2023వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** వేలం వేయుదురని ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది. వేలం పాటలో పాల్గొనదలచినవారు పై తేదీన హాజరై వేలం పాటలో పాడుకొనవచ్చును. ఇతర వివరాలకు DHR/ వాది గారి అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వేలపు ఆస్తి వివరములు

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, (తూర్పుగోదావరి జిల్లా) మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్-రిజిస్ట్రార్ చేరిన గోగన్నమఠం గ్రామపంచాయితీలో చేరిన గోగన్నమఠం గ్రామం తాలూకు ఇళ్ళ స్థలం జిరాయితీ మెరక రి.స. నెం. 156/5లో య. 0-27 సెంట్లు, 1307 చదరపు గజాలుకు హద్దులు.
తూర్పు: సాగి వరహాలరాజు గారి భూమి.
దక్షిణం: పంట కాలువ.
పడమర: భూపతిరాజు కొండలరాజు గారి భూమి.
ఉత్తరం: భూపతిరాజు కొండలరాజు గారి భూమి.

ఇందలి నానావిధ ఫలవృక్షములు మరియు సమస్త ఈజిమెంటరీ హక్కులతో సహా వేలం వేయబడును.
1. DHR/ వాది గారి కిమ్మత్తు: రూ. 15,00,000/-
2. శ్రీ కోర్టు అమీనా గారి విలువ: రూ. 20,00,000/-
3. మార్కెట్/ సబ్-రిజిస్ట్రార్ గారి విలువ: రూ. 16,99,100/-

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

ఎం.వి.సత్యనారాయణ
DHR/ వాది తరుపున న్యాయవాది, రాజోలు
రాజోలు సెల్: 8919301455
02-12-2023 9440152592